క్లుప్తంగా

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



మాగనూర్: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని నేరడగం పంచాయతీ ఆవరణలో గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ధ్రువపత్రాలను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను తప్పకుండా నెరవేర్చుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అశోక్‌గౌడ్, హుస్సేనప్ప, నాయకులు కుర్వ ఆనంద్, కాశప్ప పాల్గొన్నారు.

ఆలయాల్లో అమావాస్య పూజలు



ధన్వాడ: అమావాస్యను పురస్కరించుకుని బుధవారం మండలంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మోత్సవాలు



దామరగిద్ద: మండల సరిహద్దు రాష్ట్రమైన కర్ణాటకలోని యానగుంది క్షేత్రంలోని మాత మాణికేశ్వరి క్షేత్రంలో గురువారం నుంచి శరన్నవరాత్రి, బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగనున్నాయి. ఉత్సవాలకు పేటనుంచి పాదయాత్రగా దామరగిద్ద మీదుగా తరలిన వేంకటేశ్వరుడి విగ్రహ శోభయాత్రకు దామరగిద్ద భజన మండల ఘన స్వాగతం పలికింది. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, నాయకులు గోపాల్‌రావు, వెంకట్రాములు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై మాక్‌పోలింగ్



నారాయణపేట రూరల్: పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. పిల్లలకు పోలింగ్ విధానంపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన కార్యక్రమంలో 8, 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. కొందరు ఎమ్మెల్యేగా పోటీ చేయగా, వారు నామినేషన్ ప్రక్రియ నుంచి ప్రచారం, పోలింగ్, కౌంటింగ్ విషయాను దగ్గరుండి పరిశీలించారు. ప్రిన్సిపాల్ విశాల యాదయ్యశెట్టి, టీచర్లు పాల్గొన్నారు.

నిలిచిన భవన నిర్మాణ పనులు

మాగనూర్: మండలంలోని తళంకేరి గ్రామ పంచాయతీ నూతనంగా ఏర్పడటంతో పంచాయతీ భవనం శిథిలావస్థలోని పాఠశాల భవనంలో కొనసాగుతుంది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలను మంజూరు చేయడంతో మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు వేగంగా నిర్మాణం చేసుకుని, ప్రారంభించుకున్నారు. తళంకేరి గ్రామ పంచాయతీ భవనం మాత్రం ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. అర్ధాంతరంగా నిలిచిన పనులతో గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారు. గ్రామ పంచాయతీ పనులు నిలిచి కొన్ని నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. భవన నిర్మాణ పనులు చేపట్టిన అధికారుల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. సంవత్సరాలు గడిచినా పనులు మాత్రం సాగడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు.





ఊట్కూరులో..



దన్వాడ మండలం కిష్టాపూర్‌లో ..



నర్వలో విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మాగనూర్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు

జాతిపితకు ఘనంగా నివాళి



మక్తల్‌లో విగ్రహానికి పూలమాలవేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తదితరులు

సాక్షి, నెట్‌వర్క్: మహాత్మాగాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా విద్యాశాఖ, విద్యుత్‌శాఖ, ఎమ్మార్సీ, తహసీల్దార్, ఆర్టీసీ డిపోలో ఆయన చిత్రపటానికి ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పూలమాల వేసి నివాళులర్పి ంచారు. జిల్లా కేంద్రంలోని పలు సంఘాలు నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. అలాగే పట్టణంలోని స్వామి వివేకానందపార్క్‌లో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, వీరసవార్కార్‌చౌరస్తాలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వేర్వేరుగా లాల్ బహదూర్ శాస్త్రి ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

● మక్తల్ పట్టణంలోని బుధవారం కన్యకాపరమేశ్వరి అలయం వద్ద ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ట్రెయినీ కలెక్టర్ గరిమా నరుల్లాతో కలిసి బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. వారు మాట్లాడారు.. బాపూజీ ఆశయ సాధనకోసం అందరం కృషిచేసి చేయాలని కోరారు. కార్యక్రమాల్లో బీకేఆర్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, ప్రత్యేక అధికారి నాగశివ, రాకేష్, రవికుమార్, శ్రీనివాస్‌గుప్తా, జగదీష్, హరికృష్ణ, కట్టాసురేష్, రాజుల ఆశిరెడ్డి, కొండయ్య, అనుగొండ శ్రీనివాసులు రాములు తదితరులు ఉన్నారు.

● ఊట్కూర్ మండలంలోని గాంధీనగర్‌లో బుధవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో కలిసి గాంధీవిగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలు గాంధీజీ చూపిన అహింసా మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని స్వాతంత్ర్యం సాధించాయని అన్నారు. అలాగే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, నాయకులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గుప్తా, బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, బాల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్ తహసీల్దార్ రవి, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, కార్యదర్శి శ్రీనివాస్, గోపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

● సత్యం, అహింసా మార్గాలే ఆయుధంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ స్ఫూర్తి గొప్పదని కాంగ్రెస్ నాయకులు మాదిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్వమండలం పాథర్చేడ్‌లో బాపూజీ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బుచ్చారెడ్డి, జయరాములుశెట్టి, స్వామి, ఈశ్వరయ్య, చెన్నయ్యసాగర్, రవీందర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

● కోస్గి మండలం స్థానిక రామాలయం చౌరస్తాలో ఉన్న గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చల్ల శ్రవణ్, నరేందర్, శ్రీరాములు, వెంకటేశం, గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● బాపూజీ ఆశయ సాధనకు అందరూ కృషిచేయాలని ఇన్‌చార్జి తహసీల్దార్ సురేష్‌కుమార్ అన్నారు. బుధవారం మాగనూర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● మద్దూర్ మండలం ఆయా గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే భూనీడ్ గ్రామ పంచాయతీ వద్ద ఎంపీఓ రామన్న గ్రామస్తులచే స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు.

● దామరగిద్ద మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం, మండల కేంద్రంతోపాటు అన్ని పంచాయతీలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ టీచర్లు, అధికారులు పాల్గొన్నారు.

● మరికల్ మండలంలోని పలువురు నాయకులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి పలు సమస్యల పరిష్కారం కోసం తీర్మానం చేశారు. అలాగే పెద్దచింతకుంట గ్రామ యువకుల ఆధ్వర్యంలో లాల్ బహదూర్ శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు, విద్యార్థులు, సత్యానారాయణ, ఆనంద్‌కుమార్, శ్రీనివాస్, రమేష్, కృష్ణయ్య, వెంకన్న పాల్గొన్నారు.

● ధన్వాడ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గాంధీజీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి పలు సమస్యల పరిష్కారం కోసం తీర్మానం చేశారు.



మరికల్‌లో విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక గాంధీనగర్‌లోని గాంధీజీ విగ్రహానికి బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి బీజేపీ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగురావు నామాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ పగడకుల, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య, నాయకులు రఘువీర్‌యాదవ్, నందు నామాజీ తదితరులు పాల్గొన్నారు.

– బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ...

జిల్లా కేంద్రంలోని గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహానికి పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు విజయ్‌సాగర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గురిలింగప్ప, పార్టీ నాయకులు కన్నా జగదీష్, చెన్నారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బుల్లెట్ రాజు తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కోస్గిలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



దామరగిద్ద ఎంపీడీఓ కార్యాలయంలో..



నారాయణపేట మండలం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో

'హైడ్రా తరహా చర్యలు చేపట్టండి'

ఆత్మకూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హైడ్రా తరహ చర్యలు పట్టణంలో చేపట్టాలని, లేఅవుట్లలోని పదిశాతం ప్లాట్లు, చెరువు భూములను రక్షించాలని కాంగ్రెస్ నాయకులు బుధవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్ నాగరాజుకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మణివర్ధన్‌రెడ్డి, గంగాధర్, షంషీర్, రఫీఖ్, నాగేశ్వర్, వంశీ, శ్రీకాంత్, రమేష్‌యాదవ్, గణేష్‌ముదిరాజ్, అంబేద్కర్, అంజి, రామకృష్ణ, పరమేష్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎంగిలిపూల బతుకమ్మ సంబురం

అమరచింత: పట్టణంలోని రాంనగర్‌లో బుధవారం మహిళలు బతుకమ్మ సంబురాల్లో భాగంగా ఎంగిలి పూల బతుకమ్మను తయారు చేసి ఆడిపాడారు. తీరొక్క పూలతో బతుకమ్మను తయారు చేసి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ కుటుంబమంతా ఆరోగ్యంగా ఉండాలని మొక్కుకున్నారు. అనంతరం కోలాటం, బొడ్డెమ్మలను ఆడి బతుకమ్మను పట్టణంలోని పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సుమశ్రీ, మాధవి, లక్ష్మీదేవి, సుధ, కవిత, దుర్గాబాయి తదితరులు పాల్గొన్నారు.

తపస్ మండల కమిటీలు ఎన్నిక

కోస్గి: తపస్ ఉపాధ్యాయ సంఘం కోస్గి, గుండుమాల్ మండలాల నూతన కమిటీలను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ ఎన్నిక కార్యక్రమానికి తపస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు. కోస్గి మండల శాఖ అధ్యక్షుడిగా వెంకట్రాములు, గౌరవ అధ్యక్షుడిగా పరందాములు, ప్రధాన కార్యదర్శిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా రాజశేఖర్, కో–శాధికారిగా సత్యకుమార్, కార్యదర్శిగా రమేష్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులతో సంఘం జిల్లా బాధ్యులు రామకృష్ణారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఇరు మండలాలకు చెందిన పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న జిల్లా బాధ్యులు

ఉత్సవాలకు ముస్తాబు

- నేటినుంచి దేవి శరన్నవరాత్రులు
- తొమ్మిది రూపాలలో దర్శనం ఇవ్వనున్న అమ్మవారు



కొలువు దీరిన నల్లజానమ్మ అమ్మవారు



మక్తల్‌లో కన్యకా పరమేశ్వరి ఆలయం

మక్తల్: పట్టణంలోని శ్రీ నల్లజానమ్మ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. 12వ తేదీవరకు జరిగే ఉత్సవాల్లో అమ్మవారిని వివిధ రూపాలలో అలంకరిస్తూ ఆరాధించడం ఆనవాయితీ. మొదటి రోజుతో ఆరంభమయ్యే అమ్మవారి ఆరాధన ఉత్సవాలు దశమితో ముగిస్తాయి. ఇలా తొమ్మిది రోజులపాటు అమ్మవారు ఒక్కోరోజు ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు.

తొమ్మిది రోజులు పూజలు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం అమ్మవారి విగ్రహాలను పట్టణ పురవీధుల గుండా నృత్యాలు, భజనలు చేస్తు ఊరేగింపుగా మండపాలకు తరలిస్తారు. 3న గణపతి ప్రార్థన, ధ్వజరోహణ, 5న సాయంత్రం తులభారం, 8న కరెన్సి నోట్లతో అమ్మవారి అలంకరణ కార్యక్రమం, 9న వాసవీ మాతకు ఒడిబియ్యం కార్యక్రమం, 10న శాకాంబరి దేవి రాత్రి 8 గంటలకు తెప్పోత్సవం, 11న ఉదయం హోమం, పూర్ణహుతి, నవకలశ, ఉధ్వాసన విశేష అభిషేకం, 12న పల్లకి సేవ రథోత్సవం ఇలా తొమ్మిదిరోజులపాటు భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు.

వైభవంగా...

ధన్వాడ: దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో అమ్మవారి విగ్రహ ఏర్పాటు కోసం నిర్వాహకులు మండపాలను ముస్తాబు చేస్తున్నారు. నేటినుంచి 9 రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగనున్నాయి. అలాగే దత్తాత్రేయ స్వామి ఆలయంలో నేటినుంచి 12 వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు పూజారి బోర్లచందు తెలిపారు. ఇందులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



నారాయణపేట: నేటినుంచి లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలతోపాటు దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం స్వామివారి ఉత్సవ మూర్తి విగ్రహాలతోపాటు మాణికేశ్వరిమాత పాదుకలకు ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహించి భజన సంకీర్తనలతో పురవీధుల మీదుగా ఊరేగింపుతో మాణిక్యగిరి వరకు పాదయాత్ర తరలి వెళ్లారు. కార్యక్రమంలో జొన్నల జయంత్ రెడ్డి, బండి విజయకుమార్, శంకర్, రమేష్, గురు ప్రకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

నారాయణపేట: బుధవారం జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు.. ఎస్ఐ మాట్లాడుతూ... వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలకు నంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయించుకోవాలని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపొద్దని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు.



ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు

భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి..

దేవీ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్లు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్ఐ బుధవారం సాయంత్రం పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.. మండపాల వద్ద తీసుకోవాల్సిన భద్రతాపరమైన సూచనలు చేశారు. దుర్గామాత విగ్రహాల వద్ద 24గంటలు వలంటీర్లు అందుబాటులో తప్పకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో దుర్గామాత మండపాల ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం



సీఐ శివకుమార్, ఎస్ఐకి నగదును అందజేస్తున్న బాలకిష్టాపూర్ గ్రామస్తులు

ఆత్మకూర్: సైబర్ నేరగాళ్లతో యువత, విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ సూచించారు. బుధవారం స్థానిక వాల్మీకి చౌరస్తాలో సైబర్ నేరాలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు రోషయ్య, బీచుపల్లి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ సాధ్యమని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు బిగించాలని సీఐ శివకుమార్, ఎస్ఐ నరేందర్ అన్నారు. బుధవారం బాలకిష్టాపూర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం గ్రామస్తులు రూ.50వేలు నగదును అందజేశారు.